విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రీబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5
శ్రీ సత్యసాయి
ఆదివారం 31 ఆగష్టు 2025

# అత్యంత వైభవంగా పల్లె ఉమా 7వ వర్ధంతి

- కీశే.పల్లె ఉమ కు ఘన నివాళులు అర్పించిన పల్లె కుటుంబ సభ్యులు.
- వర్ధంతి సందర్భంగా జనసంద్రంగా మారిన పల్లె వ్యవసాయ క్షేత్రం.
- భారీగా తరలివచ్చిన ప్రముఖులు , పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు
- పెద్ద ఎత్తున రక్తదానం, అన్నదానం ,వస్త్ర దానం వంటి పలు సేవా కార్యక్రమాలు
- పుట్టపర్తి నుంచి అనంతపురం పల్లె ఉమా ఘాట్ వరకు 300 మంది యువకులతో భారీ బైక్ ర్యాలీ



అనంతపురం, ఆగష్టు 30 (అనంత ప్రభ)
మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి కీశే పల్లె ఉమా 7వ వర్ధంతి అత్యంత వైభవంగా నిర్వహించారు. రాప్తాడు మండలం ప్రసన్నాయన పల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో కీశే.పల్లె ఉమ ఘాట్ వద్ద మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు వియాన్ , వన్యా , మాజీ మంత్రి పల్లె వియ్యంకులు కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి ,ఆయన సతీమణి సౌభాగ్య రాణి,పల్లె కుటుంబ సభ్యులు ,బంధువులు మిత్రులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా అనంతపురం,సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి ప్రముఖులు, ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు ,అమిలినేని సురేంద్రబాబు,ఎంపీ పార్థసారథి, సత్యసాయి టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజనప్ప,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నగర మాజీ మేయర్ స్వరూప డిప్యూటీ మేయర్ గంపన్న ,ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ,డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, జిల్లా గ్రంధాలయ సంస్థల మాజీ చైర్మన్ గౌస్ మొద్దీన్,టీడీపీ క్రిస్టియన్ జిల్లా అధ్యక్షులు స్వామి దాస్ , సింగల్ విండో అధ్యక్షులు సావినీటి సంఘం అధ్యక్షులు, పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ ,బీజేపీ ,జన సేన,కాంగ్రెస్ ,వైసీపీ , బీఎస్పీ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఆకట్టుకున్న పల్లె ఉమా చిత్ర ప్రదర్శన: పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా పల్లె వ్యవసాయ క్షేత్రంలో పల్లె కుటుంబం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్లె ఉమా జీవిత చరిత్రకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ సిబ్బంది ఆధ్వర్యంలో ఎంతో చక్కగా ఏర్పాట్లు చేశారు. అక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరిని ఈ ఫోటో ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది.

భారీ ఎత్తున రక్తదాన శిబిరం.
పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా మల్లె వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి టిడిపి శ్రేణులు పల్లె అభిమానులు సప్తగిరి ,బాలాజీ ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల విద్యా సంస్థల నుంచి విద్యార్థులు ,సిబ్బంది , మరియు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారి వ్యక్తిగత సిబ్బంది మోపురి సురేష్ మంజునాథ్ రెడ్డి హర్షద్ భాష,త్రిలోక్ , టీడీపీ నాయకులు రమేష్ , బుట్టి నాగభూషణం, మహేశ్వర్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి, సురేష్ తో పాటు పలువురు అభిమానులు రక్తదానం చేశారు.

సిబ్బందికి కార్మికులకు పెద్ద ఎత్తున వస్త్ర దానం
మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమా 7వ వర్ధంతి సందర్భంగా పల్లె ఉమా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీబాలాజీ విద్యాసంస్థలు, శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ సిబ్బందికి , పివి కేకే ఇంజనీరింగ్ కళాశాలల సిబ్బందికి కళాశాలల నిర్మాణ కార్మికులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి చేతుల మీదుగా వస్త్ర దానం చేశారు.

పెద్ద ఎత్తున అన్నదానం:
పల్లె ఉమా ఏడవ వర్ధంతి సందర్భంగా అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి తరలివచ్చిన ప్రజలకు మాజీ మంత్రిడాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జగదీష్ కాటమయ్య వేమయ్య యాదవ్ జాఫర్ , నారాయణస్వామి, కేశవరెడ్డి శ్రీరాములు సిపిఎం పెద్దిరెడ్డి, రాభూపాల్ ,నాగేంద్ర ,అనంతపురం నగర ప్రముఖ వైద్యులు సుధీంద్ర, రామ్మోహన్ , రాంప్రసాద్ ,ఏపీపిఎస్ఎస్సి మాజీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, వైస్ చాన్సలర్లు హుసేన్ రెడ్డి, జేఎన్టీయూ రిజిస్టర్ కృష్ణయ్య, ఎస్ కే ,జేఎన్టీయూ ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.

దిగ్విజయంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన పీవీకేకే విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్, సిబ్బంది

అనంతపురం తెలుగుదేశం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి కి.శే.పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా పీవీ కేకే విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ ఆధ్వర్యంలో సిబ్బంది పలు సేవా కార్యక్రమాలు అత్యంత దిగ్విజయంగా నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ వైభవ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. విఐపి ల ఆహ్వానం మరియు భోజనం ఏర్పాట్లను కళాశాలల ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి,అనురాగ్ ,ప్రిన్సిపాల్స్ సుబ్బారావు, మన్మథేశ్వర్ రెడ్డి ,సంతోష్ కుమార్ రెడ్డి , మనోహర్ రెడ్డి ,బండి రమేష్ బాబు, ధనుంజయ రెడ్డి, శర్మ,

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు ..
## డి ఎం హెచ్ ఓ డా. ఈ.బి.దేవి హెచ్చరిక.



అనంతపురం, ఆగష్టు 30 (అనంత ప్రభ)
జిల్లాలో ఉన్న స్కానింగ్ సెంటర్లలో ఎక్కడైనా గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేసినట్లు ఆరోపణ వచ్చి రుజువైతే గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారిణీ డా.ఈ.బి. దేవిహెచ్చరించారు. ఉదయంజిల్లావైద్యఆరోగ్య శాఖకార్యాలయంలోనితన చాంబర్ లో జిల్లా స్థాయి గర్భస్థ పిండలింగ నిర్ధారణ కమిటీ సమావేశం డిఎంహెచ్ ఓ అధ్యక్షతన నిర్వహించారు.
ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ జిల్లాలో జరుగుతున్న భ్రూణహత్యల గురించి ఆరాదీశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్ లు ,డయాగ్నెస్టిక్ సెంటర్ లు అనుమతి లేకుండా నడుపుతుంటే వాటిపై ప్రభుత్వ నిబంధన మేరకు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగాఎట్టిపరిస్థితుల్లోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని డి ఎం హెచ్ ఓ స్పష్టం చేశారు. ఇంకానిర్ధారణకోసంప్రయత్నించిన లేదా ప్రోత్సహించిన అట్టివారిపై కూడా చర్యలు తప్పవని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు గర్భవతులకు వైద్య సేవలు అందిస్తూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం ప్రకారం లింగ పరీక్షల నే-రమని ఆడపిల్ల అయినా మగపిల్ల అయినా సమానమే అని తెలియజేసే విధంగా వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యంతో విస్తృతంగా వివిధమాధ్యమాల ద్వారా ప్రచార అవగాహన కార్యక్రమాలు జిల్లాలో విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. అలాగే జిల్లాలో లింగ నిష్పత్తి కన్నా తక్కువగా ఉన్న అన్ని మండలాల్లో పటిష్టమైన ప్రణాళికలు రూపొందించి వాటన్నింటినీ ప్రతినెల సంబంధితఅధికారుల కు ప్రగతి నివేదికలను తీసుకొని సమీక్షించడం జరుగుతున్నదనిసమావేశంలో డి ఎం హెచ్ ఓ తెలిపారు. జిల్లాలో గర్భస్థ పిండలింగ నిర్ధారణను అరికట్టే క్రమంలో ఐసిడిఎస్, మెప్మా, పోలీసు, స్వచ్ఛంద సంస్థల సమన్వయ సహకారాలతో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు కూడా ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతనుతెలుసుకోవాలని ఆయా కుటుంబసభ్యులు లింగ నిర్ధారణ పరీక్షలు చేపట్టరాదని సూచించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ వారి ఆదేశం మేరకు గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు ఆకాశవాణి కేంద్రం ద్వారా సందేశాత్మకంగా అవగాహన కల్పించడం జరిగిందని, అలాగే అనంతపురం ప్రధాన కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 08554- 288234 ఫోన్ నెంబర్ ద్వారా ప్రత్యేకంగా ఒక సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా వీడియోను రూపొందించి చట్టంపై ప్రచారం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే గత ఆపరేషన్ వారంలో ఒకటి అలాగే అల్ట్రాసౌండ్ స్కాన్ సెంటర్ల తనిఖీ నివేదికలు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలు, కాలేజీలలో విద్యార్థులకు కూడా లింగ నిర్ధారణ చట్టం ఆవశ్యకత గురించి అవగాహన కార్యక్రమాలు శాఖ ఆధ్వర్యంలో జరుగుతు న్నట్లు తెలిపారు.ఈసమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డా.యుగంధర్ ,డా అనుపమ డా.నారాయణస్వామి , డా శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ విష్ణుమూర్తి, సర్వజన ఆసుపత్రి చిన్నపిల్లల వైద్యులు డా.రవికుమార్, స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ పద్మశ్రీ,పాథ్యాలజీ నిపుణులు డా .దీప్తి , స్వచ్ఛంద సంస్థ ఆర్.డి. టి ప్రతినిధి డా. దుర్గేశ్ , రెడ్స్ సమ-స్థా అనిత ,ఐసిడిఎస్ వెంకటేశ్వరి,డెమో త్యాగరాజు,డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించిన ఎంఈఓ-2

కూడేరు, ఆగష్టు 30 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్, అమరావతిలోని స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ ఎం. వెంకట కృష్ణ రెడ్డి, ఆదేశాల మేరకు శనివారం రోజున క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కాంప్లెక్స్ మీటింగుకు ప్రభుత్వ, ఎయిడెడ్, కేజీబీవీ , రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయుల హాజరయ్యారు. కాంప్లెక్స్ మీటింగ్ లో మండల విద్యాధికారి సాయికృష్ణ మాట్లాడుతూ కాంప్లెక్స్ మీటింగ్ లోని అంశాలను వివరించారు. తేది, సమయం మరియు హాజరు ఈ మీటింగ్‌ను ఆగస్టు 30, 2025న మధ్యాహ్నం 1:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించాలని. 100% హాజరు తప్పనిసరిగా ఉండాలని ఆయన అన్నారు.పాఠశాల సమయాల ఆగస్టు 30న పాఠశాలలు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మాత్రమే పనిచేస్తాయి.
మధ్యాహ్న భోజనం 11:45 గంటల కల్లా పూర్తి చేయాలి.
అజెండా ఒకటి.....ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు (1-5 తరగతులు) మరియు మరొకటి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు(6-10 తరగతులు)
ఉమ్మడి సెషన్ (మధ్యాహ్నం 1:00 - 2:00) హాజరు సమీక్ష, ఎఫ్ ఏ-%×% పరీక్షల ఫలితాల విశ్లేషణ, సిడి గ్రేడ్ విద్యార్థుల ప్రగతి కోసం కార్యాచరణ ప్రణాళిక తయారీ, మరియు సిలబస్ పూర్తిపై చర్చ జరుగుతుంది
ప్రత్యేక సెషన్లు
(మధ్యాహ్నం 2:00 - 3:00)
టీచర్ హ్యాండ్‌బుక్' ఎలా ఉపయోగించాలి... మరియు మోడల్ పాఠాలపై చర్చ. ఈ సెషన్‌లో 1-2 మరియు 3-5 తరగతులను బోధించే ఉపాధ్యాయులకు వేర్వేరు సెషన్లు ఉంటాయి.
సెషన్ 3
(మధ్యాహ్నం 3:15 - 4:00)
ప్రాథమిక ఉపాధ్యాయులకు ఎఫ్ ఎల్ ఎన్ పై వీడియో ప్రదర్శన మరియు చర్చ, మరియు సెకండరీ ఉపాధ్యాయులకు ఎస్ ఎస్ సి పరీక్ష బ్లూప్రింట్‌ల గురించి చర్చ.
సెషన్ 4
(సాయంత్రం 4:00 - 5:00)



అసెస్‌మెంట్‌లు, అసెస్‌మెంట్ బుక్‌లెట్‌పై చర్చ, మరియు తదుపరి నెల లక్ష్యాలను చేరుకోవడానికి కార్యాచరణ ప్రణాళిక.ముఖ గుర్తింపు
ఉపాధ్యాయుల హాజరును మధ్యాహ్నం 1:00 గంటలకు మరియు సాయంత్రం 5:00 గంటలకు ముఖ గుర్తింపు ద్వారా నమోదు చేస్తారు.
నిషేధిత అంశాలు
బదిలీలు లేదా పదోన్నతులపై సన్మాన కార్యక్రమాలు, పుట్టినరోజు పార్టీలు, వ్యక్తిగత పర్యటనలు, సైట్ సీయింగ్, వ్యక్తిగత విషయాలు, మరియు యూనియన్ మీటింగ్ చర్చలు వంటివి ఈ సమావేశాల్లో నిషేధించారు.
అధికారుల బాధ్యతలు
క్లస్టర్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ ఉపాధ్యాయుల 100% హాజరును, డిజిటల్ మౌలిక సదుపాయాల లభ్యతను, మరియు సెషన్ సజావుగా సాగేలా చూసుకోవాలి.అలాగే, ఉపాధ్యాయులు ఫీడ్‌బ్యాక్ ఫారం సమర్పించేలా చూడాలి. మండల మరియు జిల్లా స్థాయి అధికారులు
జిల్లా సమగ్ర శిక్షా నుండి ప్రతి క్లస్టర్‌కు ఒక బాధ్యత గల అధికారిని కేటాయించాలి. వీరు మీటింగ్‌లను పర్యవేక్షించి, మానిటరింగ్ ఫార్మాట్‌ను పూరించాలి. ఈ సూచనలను కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని ఈ ప్రకటనలో పేర్కొన్నారు

# నూతన బార్ల మద్యం పాలసీ 2025-2028 లాటరీ ప్రక్రియ విధానం విజయవంతం

పుట్టపర్తి, ఆగష్టు 30 (అనంత ప్రభ)
నూతన బార్ల మద్యం పాలసీ 2025-2028 లాటరీ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు.
శనివారం స్థానిక శ్రీ సాయి ఆరామంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నూతన బార్ల పాలసీ 2025-2028 లాటరీ ప్రక్రియ నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 11 సాధారణ బార్లకు నోటిఫికేషన్ విడుదల చేయగా ఇందులో హిందూపురం, కదిరి పట్టణాలలో రెండు చొప్పున ధర్మవరం, పెనుకొండ పట్టణాలలో ఒకొక్కటి చొప్పున మొత్తం 06 బార్లకు గాను దరఖాస్తు చేసుకొన్న 24 మంది అభ్యర్థులు సమక్షంలో లాటరీ ద్వారా 06 బార్లను సక్సెస్ఫుల్ దరఖాస్తుదారులకి కేటాయింపు చేయడం జరిగింది. అలాగే జిల్లా లోని గీత కులాల వారికి రిసర్వ్ చేయబడిన ఒక బార్ కి 11 మంది దరఖాస్తు దారుల సమక్షంలో లాటరీ ద్వారా దరఖాస్తుదారులకి కేటాయింపు చేయడం జరిగింది. మొత్తం శ్రీ సత్య సాయి జిల్లా లోని 7 బార్లను సక్సెస్ఫుల్ దరఖాస్తుదారుల కి కేటాయింపు చేయడం జరిగింది. ఈ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్లు తో పకడ్బందీగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణం లో నిర్వహించడం జరిగిందని అన్నారు.




ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీ గోవింద నాయక్, అసిస్టెంట్ ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీ బి. నరసింహులు, జిల్లా లోని ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ వారి సిబ్బంది మరియు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది తదితరులు

# జిల్లాలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి..

పుట్టపర్తి, ఆగష్టు 30 (అనంత ప్రభ)
జిల్లాలో గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీస్ శాఖ పరంగా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ గారు తెలియజేశారు.

పుట్టపర్తి, హిందూపురం ,పెనుగొండ, ధర్మవరం , కదిరి సబ్ డివిజన్ పరిధిలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందని,
విగ్రహాల నిమజ్జన సమయంలో అనుచరించాల్సిన నియమాలు తీసుకోవలసిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సహకరించాలని నిర్వాహకులకు సూచించారు.

జిల్లాలోని అన్ని విగ్రహాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని , ప్రాంతాల వారీగా విగ్రహాల వద్ద గస్తీలు చేపడుతున్నారన్నారు.

విగ్రహాల నిమజ్జనం జరిగే ప్రదేశాలు కూడా వివిధ శాఖలతో అధికారులతో కలిసి గుర్తించడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు.



డిజేల అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

ఊరేగింపు సమయంలో ఎవరూ కూడా రెచ్చగొట్టే విధంగా వ్యవహరించరాదన్నారు.

నిమజ్జనం సమయంలో చిన్నపిల్లలు వృద్ధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.
బందోబస్తులో భాగంగా అత్యాధునిక సి.సి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తూ ప్రత్యేక నిఘా పెట్టామన్నారు.
వినాయక నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు ఉత్సవ కమిటీల నిర్వాహకులు, పీస్ కమిటీలు సంయుక్తంగా కృషి చేయాలని ఇప్పటికే గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు పోలీస్ నియమ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి తెలియజేశామన్నారు.

# శింగనమల క్రాస్ లో శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం

కూడేరు, ఆగష్టు 30 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా సింగనమల క్రాస్ లో 9వ శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రామ్ చరణ్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శింగనమల క్రాస్ లో శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రామ్ చరణ్ యాదవ్ తెలిపారు అలానే అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగనమల ఎంపీడీవో భాస్కర్ రాయల్ హాజరయ్యారు అనంత స్వామివారి చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు.ఈ వారం అన్నదాన దాత స్వామి వారి భక్తుడు సింగనమల మండలం పెద్దమట్ల గొంది గ్రామానికి చెందిన డ్రైవర్ కాయల సంజీవుల యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వారు , సహకరించిన వారు సింగనమల బోయ రుషింగ్ అన్న మున్రాజు , కుమ్మర గురుస్వామి, శివపురం గ్రామ పట్రా, రాముడు, పట్రా ప్రసాదు,వడ్డే ఆదినారాయణ,పూజారి



నారాయణస్వామి, కాయల రమణయ్య యాదవ్,గురుస్వామి,నగేష్, ఆది ,ముత్యాలు,నరేష్, ఆటో రుషింగమాయ్య, గంగరాజు బెస్త శివ, నల్లప్ప ఎర్రి స్వామి శంకర్, రఫీ అనంతపురం మళ్ళీ, సహిన, స్వామి వారి భక్తులు తదితరులు పాల్గొన్నారు

## పరిటాల రవీంద్రకు ఘన నివాళి



యాడికి, ఆగస్టు 30 (అనంత ప్రభ)

పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా యాడికి మండలం రాయల చెరువు గ్రామంలోని టిడిపి కార్యాలయం నందు మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వేలూరు రంగయ్య మాట్లాడుతూ పరిటాల రవీంద్ర రాజకీయరంగంలో అడుగుపెట్టి ఎమ్మెల్యేగా, మాజీ మంత్రిగా ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, ప్రజల సమస్యలపై పోరాడిన ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపు లభించిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అన్న ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారని ఆయన బాటలో నడిచిన పరిటాల రవీంద్ర పేదల అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ మాదాల అనిల్ , మాజీ సర్పంచ్ గోపాల్ నాయుడు, నాగరాజు గౌడ్, జాఫర్ మెకానిక్, రమేష్, నరేంద్రబాబు, ఖాజా పెద్దపేట, నాగేంద్ర తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అనాధ మృతులకు అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



యాడికి, ఆగస్టు 30 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న కరణం సుబ్బారావు అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఈయనకు పిల్లలు ఎవరూ లేక వాళ్ల బంధువుల అమ్మాయిని దత్తత తీసుకొని పెంచుకోవడం జరిగింది ప్రస్తుతం ఆమె కెనడా దేశంలో ఉండడంతో సుబ్బారావు సోదరుడు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారిని సంప్రదించి అంత్యక్రియలు నిర్వహించాలని కోరగా, స్పందించిన ఫౌండేషన్ వారు వెంటనే వారి సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం సమీపంలో ఉన్న తేరు మిద్దె వద్ద శనివారం ఒక అనాధ చనిపోవడం జరిగింది. యాడికి పోలీసువారి సమాచారంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు అనాధ మృతదేహానికి కూడా అంత్యక్రియలు పూర్తి చేశారు. అనాధ మృతుని అంత్యక్రియల ఖర్చుల కోసం దడియాల ఆది 500 రూపాయలు, మరొక దాత 400 రూపాయలు సహాయం చేయడం జరిగిందని ఫౌండేషన్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు బాలకృష్ణ, బడిగించుల వేణు, కావలి సుధాకర్, బోయ అశోక్ కుమార్ పాల్గొన్నారు

## అర్థ గణాంక శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎం. పర్వతప్ప



ఉరవకొండ, ఆగస్టు 30 (అనంత ప్రభ)

అర్థ గణాంక శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా వజ్రకరూరు మండలం సహాయ గణాంక అధికారి ఎం.పర్వతప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శనివారం అనంతపురం జిల్లా కేంద్రంలోని అర్థ గణాంక శాఖ ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో జిల్లా యూనిట్ ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికల అధికారిగా గణాంక అధికారి కె.గిరిధర్ పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగాయి. అర్థగనంక శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎం పర్వతపుప్పతోపాటు ఉపాధ్యక్షులుగా యాడికి మండలం ఏఎస్ఓ శ్రీనివాస్ నాయక్,కార్యదర్శిగా అనంతపురం మండలం ఏఎస్ఓ కళ్యాణి,సహాయ కార్యదర్శిగా ఆత్మకూరు మండలం ఏఎస్ఓ మమత,ట్రెజరర్ గా అనంతపురం మండలానికి చెందిన డివైఎస్ఓ లక్ష్మోజి లను నూతన కమిటీ ఎన్నిక చేసి నియామక పత్రాలు అందజేశారు.

## యాడికి మండలంలో ఘనంగా వినాయక నిమజ్జనం





యాడికి, ఆగస్టు 30 (అనంత ప్రభ)

యాడికి మండలంలో 5 రోజుల నుంచి పూజలు అందుకున్న గణనాథులను శనివారం నిమజ్జనోత్సవం శ్రద్ధా భక్తులతో ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి తెచ్చిన గణేశ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రభుత్వం కేటాయించిన వివిధ ప్రదేశాలలో నిమజ్జనం చేశారు. జై గణేశా జై జై గణేశా అంటూ భక్తుల నినాదాలతో గ్రామ వీధులు మార్మోగాయి. డప్పులు, సంగీత బృందాలు, నృత్యాలతో ఊరేగింపులు ఆకట్టుకున్నాయి. చిన్నా పెద్దలంతా ఉత్సాహంగా పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యాడికి సీఐ ఈరన్న ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి నుంచి సాయంత్రం వరకూ నిమజ్జన కార్యక్రమాలు కొనసాగాయి. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుతంగా నిమజ్జనోత్సవం ముగిసింది.

## రాష్ట్రంలో అనంతపురము జిల్లా కు మాత్రమే సీస్ అమౌంట్ ఇవ్వడంలో ఎస్ పి డి సమగ్ర శిక్ష నిర్లక్ష్యం విడాలి



అనంతపురం, ఆగష్టు 30 (అనంత ప్రభ)

అనంతపురం డాక్టర్. హెచ్ రామచంద్ర మండల విద్యాశాఖ అధికారి. సంఘండాక్టర్.రామచంద్ర మండల విద్య శాఖ అధికారి పత్రిక సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర నాయకుల విద్యాశాఖ లో జరుగుతున్న,లోపాలు అక్రమాలపైన స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సమగ్ర శిక్ష గత మూడు సంవత్సరాలుగా అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీ గారు రాష్ట్ర కార్యాలయానికి లెటర్ రాసిన కేవలం విని అనంతపురం జిల్లాకు రావలసిన దాదాపుగా ఇరువై లక్షలు ఇరువై వేల రూపాయలు అమౌంట్ పంపకుండా నిర్లక్ష్యభావం వహిస్తూ అనంతపురం జిల్లా విషయంలో తన యొక్కనిర్లక్ష్య వైఖరిని మార్చుకొని రాష్ట్రంలో అనంతపురం జిల్లాకు మాత్రమే రావాల్సిన సేస్ అమౌంట్ ఇవ్వకపోవడం చాలా దారుణం ఇప్పుడైనా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు గారు సానుకూలంగా స్పందిస్తారని మండల విద్యాశాఖ అధికారి సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ

స్టేట్ ఎడ్యుకేషనల్ అసెస్మెంట్ సర్వే 2023వ సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా ఎంఈఓ 2 ల ఆధ్వర్యంలో నిర్వహించడం మైనది ... దీనికి సంబంధించి రాష్ట్రం నుంచి వచ్చిన దాదాపు ఇరువై లక్షలు ఇరువై వేల అమౌంట్ గత జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి గారు దురుద్దేశంతో చేసిన తప్పుడు నిర్ణయం తీసుకొని డబ్బును వెనక్కి పంపడం జరిగింది మండలంలో ఉండే హెడ్మాస్టర్లకు ఎగ్జామినేషన్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది... అలాగే మూడు,ఆరు, తొమ్మిది వ తరగతుల చదివే విద్యార్థులకు సీస్ 2023 పరీక్షను నిర్వహించడం కొరకు ఫీల్డ్ విలివిజిలేటర్లను( యఫ్ 1) కూడా నియమించి ఆ ఎగ్జామ్ జరిగిన వెంటనే ఫీల్డ్ ఇన్విజిలేటర్లకి రెమ్యునరేషన్గా ఐదు వందల రూపాయలుబి కూడా ఇవ్వడం జరిగినది ..కానీ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీస్ 2023 ఎగ్జామ్స్ సంబంధించి మండల స్థాయిలో ఎమ్మార్సీ సిబ్బందికి మరియు ఎంఈఓ.%××% లకు ఇంతవరకు ఎగ్జామినేషన్ రెమ్యూనరేషన్ మరియు ఇతర అలవెన్సులు ఇవ్వలేదు వెంటనే మా మీద దయ వచ్చి సీస్ 2023 ఎగ్జామును ఘనంగా నిర్వహించిన ఎమ్మార్సీ సిబ్బందికి మరియు ఎంఈఓ.%××% లకి వెంటనే అలవెన్సులు ఇవ్వాల్సిందిగా తెలియజేయడమైనది

ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆర్ఈఎఫ్ రాయలసీమ గౌరవాధ్యక్షుడు వలగొండ రామకృష్ణ జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్ తదితరులు పాల్గొన్నారు

## 1975 సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల సమ్మేళనానికి సన్నాహాలు

యాడికి, ఆగస్టు 30 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1975 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు స్వర్ణోత్సవ సంవత్సరం సందర్భంగా బాల్యమిత్రుల అపూర్వ సమ్మేళనం కొరకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థులైన మహబూబ్ బాషా (విశ్రాంత ఉపాధ్యాయుడు) తెలిపారు.

ఈ కార్యక్రమంలో 1975 వ బ్యాచ్‌లో భాగమైన విద్యార్థులు తమ బాల్యమిత్రులను తిరిగి కలవడమే కాకుండా, పాఠశాల రోజుల్లో ఉండే నాటి అనుభవాలను, జ్ఞాపకాలను గుర్తుకు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని, ఈ కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే కలిసిన మిత్రులతో చర్చలు జరిపామని, ఈ అపూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని 2025 అక్టోబర్ నెలలో నిర్వహించడానికి నిర్ణయించామని, ఈ బ్యాచ్ కు చెందిన మరింత మంది మిత్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు అందరూ కలసి కృషి చేయాలని, ఈ విధమైన గెట్ టు గెదర్ కార్యక్రమాలు, మన జీవితంలో ఉన్న ముఖ్యమైన సంబంధాలు మరియు జ్ఞాపకాలను మరింత బలపరచడంలో సహాయపడతాయని తెలిపారు. ఈ ప్రత్యేక సమావేశం పురాతన స్నేహాలకు మరువని గుర్తుగా పునరుద్ధరణకు దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన విషయాలను యాడికి మండల కేంద్రానికి చెందిన లింగం చంద్రశేఖర్ (9440088366), అనంతపురానికి చెందిన జె సత్యనారాయణ ( 9347225726 ), మహబూబ్ బాషా ( 9440459312 ) సంప్రదించాలని తెలిపారు

## జూట్ బ్యాగులు ప్రదర్శన



ఉరవకొండ, ఆగస్టు 30 (అనంత ప్రభ)

ఉరవకొండ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ యందు అనంతపురం రూడ్ సెట్ ఆధ్వర్యంలో బేసిక్ ఆఫ్ మేకింగ్ జూట్ ప్రొడాక్ట శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకున్న సందర్భంగా వారు తయారు జేసీన జూట్ బ్యాగు లు శనివారంప్రదర్శించారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీంద్ర కుమార్ , రూడ్ సెట్ కో ఆర్డినేటర్ సురేష్ , శిక్షకుడు శ్రీ తౌడు ,,సహాయ శిక్షణ అధికారులు సింగాడి దుర్గ ప్రసాద్, శ్రీ రేఖ పాల్గొన్నారు.

## వ్యాంగ పింఛన్లు అందుకుంటున్న వారికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి.



అనంతపురం, ఆగష్టు 30 (అనంత ప్రభ)

గత 15రోజులుగా దివ్యాంగ పింఛన్లు రద్దు చేశారంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదు. దివ్యాంగుల పింఛన్లు అందుకుంటున్న వారికి రాష్ట్ర వ్యాప్తంగా పునః పరిశీలన కోసం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో నలభై శాతం కంటే తక్కువగా ఉన్న వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. వీరు అప్పీలు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇప్పటికే చాలా మంది అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయం, రూరల్ ఎంపీడీఓ కార్యాలయాల్లో అప్పీలు చేసుకున్నారు. వీరందరికీ సెప్టెంబర్ ఒక్కటావా వ తేదిన యధావిధిగా పింఛన్లు అందుతాయి. అయితే ఇంకా అప్పీలు చేసుకోని వారు ఇవాళ అంటే ఆగష్టు ముప్పై న శనివారం సాయంత్రం ఐదు గంటల లోపు నగరపాలక సంస్థ, ఎంపీడీఓ కార్యాలయాల్లో అప్పీలు చేసుకునే అవకాశం ఉంది. ఎవరైతే అప్పీలు చేసుకుంటారో వారికి ఒక్కటవ వ తేది యాధావిధిగా పింఛన్లు అందుతాయి. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## ఘనంగా స్వర్గీయ పరిటాల రవీంద్ర 67 వ జన్మదిన వేడుకలు



ఆత్మకూరు, ఆగష్టు 30 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రం పార్టీ కార్యాలయం దగ్గర స్వర్గీయ పరిటాల రవీంద్ర 67 వ జన్మదినం సందర్భంగా మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వర్గీయ పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పరిటాల అభిమానులు, మాజీ కన్వీనర్ మనోరంజని, మాజీ కన్వీనర్ పిల్లల వేణుగోపాల్, మాజీ కన్వీనర్ సూర్యనారాయణ, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వల్లపు నాగేంద్ర, వాల్మీకి సాధికార కందల ఓబుళపతి, రైతు సంఘం అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, మహిళా విభాగం లక్ష్మీదేవమ్మ, సర్లమ్మ, సుజాతమ్మ, ఆదిలక్ష్మి , సింగంపల్లి కేశవ, తిక్క స్వామి,బాబా చికెన్ వల్లి,రాజా రమేష్, ఉమాపతి ఏకాంతం, గాలి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీలో హిందీ పీజీటీ పోస్ట్ ఎంపికైన జి.అమృతవాణి



ఉరవకొండ, ఆగస్టు 30 (అనంత ప్రభ)

ఏపీ మెగా డీఎస్సీలో హిందీ పీజీటీ జోనల్ పోస్టుకు విడపనకల్లు మండల పరిధిలోని పెద్ద కొట్టాలపల్లి గ్రామానికి చెందిన జి అమృతవాణి ఎంపికయింది.తండ్రి జి.శంకరయ్య సోషల్ వర్కర్ గా సమాజ సేవలో ఉంటూ తల్లి జి.లక్ష్మీనరసమ్మ ప్రైవేట్ లో ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగి-స్తున్నారు.తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే కష్టపడి చదివి డీఎస్సీలో ఉద్యోగం సాధించినట్లు జి.అమృతవాణి తెలిపారు.ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన బోధన చేసి భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు.అమృతవానికి ఉద్యోగం రావడంతో కుటుంబం సభ్యులు,బంధువులు హర్షం వ్యక్తం చేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.




# నేరేడుపండు ప్రయోజనాలు



నేరేడు పండుని ఆంగ్లంలో ఆప్రికాట్ అంటారు. శీతల ప్రాంతాలలో ఎక్కువగా దొరుకుతుంది. ఆప్రికాట్ మరియు డ్రై ఆప్రికాట్ తినడం వలన అధిక మొత్తంలో మనం ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మన ఆహారంలో భాగంగా డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం మన ఆరోగ్యానికి అత్యంత మంచిది, అలాంటి డ్రై ఫ్రూట్స్ లో ఒకటి అయినా ఆప్రికాట్ ని ప్రతి రోజు తీసుకోవడం ఇంకా మంచిది.

ఆప్రికాట్ లో అధిక మొత్తంలో పోషక విలువలు మినరల్స్ ఉంటాయి, ఆప్రికాట్స్ లో స్థూల పోషకాలు మరియు సూక్ష్మ పోషకాలు కూడా ఉంటాయి. అందువలన ప్రతి రోజు ఆప్రికాట్ తీసుకోవడం వలన చాలా రకాల రుగ్మతలను దూరం చేసుకోవచ్చు.

### రక్తం పెరగడానికి నేరేడుపండు ఎలా ఉపయోగపడుతుంది ?

డ్రై ఆప్రికాట్ రక్తం పెరగటానికి చక్కగా పనిచేస్తాయి, ప్రతి రోజు ఆప్రికాట్ తినడం వలన హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరుగుతుంది, దీనిలో ఉండే కాపర్ ఇరాన్ గా శోషించబడుతుంది. వీటిలో ఉండే సెల్యులోస్ లాంటి పిచూ పదార్థాలు ఉండటం వలన శరీరంలోని నీటి స్థాయిని సమృద్ధిగా ఉంచడానికి సహకరిస్తాయి.

ఆప్రికాట్స్ లోని స్థూల పోషకాలు

100 గ్రాముల ఆప్రికాట్స్ లో 260 గ్రాముల శక్తి ఉంటుంది, 0. 5 గ్రాముల fat ,60 గ్రాముల కార్బోహైడ్రేట్స్, పోటీన్స్ 3.5 గ్రాములు, 7.6 గ్రాముల ఫైబర్ ఉంటుంది.

### ఆప్రికాట్స్ లోని సూక్ష్మ పోషకాలు

బీటా కెరోటిన్ 2163 మైక్రో గ్రాములు, విటమిన్ కె 3.1 మైక్రో గ్రామ్స్ , విటమిన్ ఇ 4.3 మిల్లి గ్రామ్స్, నియాసిన్ బి విటమిన్స్ 2. 5 మిల్లి గ్రాములు, పొటాషియం 1160 మిల్లి గ్రాముల

ఆప్రికాట్ తో కంటి చూపు మెరుగుపడుతుంది

నేరేడు పండు లో విటమిన్ ఏ మరియు విటమిన్ సి లు అధికంగా ఉంటాయి, విటమిన్ ఏ వలన దృష్టి మందగించడం వంటి సమస్యను తగ్గించి, కంటి చూపు మెరుగుపరిచి కంటి చూపు సక్రమంగా ఉండటంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి.

### డ్రై నేరేడు పండు లో ఉండే విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది

ఆప్రికాట్స్ లో యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి, ఆప్రికాట్స్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ మన శరీరంలో ఉండే విషపదార్థాలను బయటకు పంపించడానికి ఉపయోగపడుతాయి.

శరీరంలోని కాన్సర్ కారకాలు అయిన ఫ్రీ రాడికల్స్ ని నియంత్రించడానికి చక్కగా సహకరిస్తాయి.

### గుండె ఆరోగ్యంగా ఉండటానికి ఆప్రికాట్ మంచిది

ఆప్రికాట్ గుండె ఆరోగ్యంగా ఉండానికి చక్కగా ఉపయోగపడుతుంది అలాగే ఆప్రికాట్ లో ఉండే పొటాషియం వలన హార్ట్ బీట్ ని రెగ్యులేట్ చేయడానికి సహకరిస్తుంది. ఎముకలు వాటి పని తీరుని మెరుగుపరుస్తుంది.

ఆప్రికాట్ లో ఉండే కాటచిన్స్ మరియు క్లోరోజెన్స్ వలన 70% ఫ్రీ రాడికల్స్ తొలిగిపోవడం తో పాటు టాక్సిన్స్ అన్ని వెళ్ళి పోవడం జరుగుతుంది. మన శరీరంలోని రసాయన ప్రక్రియలో జరిగే అక్షిడేటివ్ స్ట్రెస్ వలన మన కణజాలం లోని డిఎన్ఏ కి హాని జరిగే అవకాశం ఉంటుంది, ఆప్రికాట్ లో ఉండే విటమిన్ ఏ, ఇ మరియు కె లు మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచి మరియు డిఎన్ఎ ఆరోగ్యంగా ఉండటానికి సహకరిస్తాయి.

ఆప్రికాట్ లో ఉండే విటమిన్లు మరియు మినేరల్స్ వలన చర్మ అందంగా కాంతి వంతగా ఉండటానికి మారియు మొటిమలు దూరం చేయడంలో కూడా చక్కగా పనిచేస్తాయి.

**షుగర్ వ్యాదిని సైతం తగ్గించే అద్భుతమైన పండు నేరుడు పండు(ఆప్రికాట్)**

నేరేడు గింజలలో మధుమేహం వ్యాదిని తగ్గించడానికి ఉపయోగపడె ఔషద విలువలు ఉంటాయి. నేరేడు పండును క్రమంగా తీసుకోవడం వలన మరియు నేరేడు పండులోని గింజలను పొడి చేసి చూర్ణం లాగా తీసుకవడం వలన రక్తంలోని చెక్కర స్థాయి తగ్గిపోయి షుగర్ వ్యాది అదుపులో ఉంటుంది. షుగర్ వ్యాది ఉన్నవారిలో ఇన్సులిన్ సక్రమంగా విడుదల జరగదు ఈ నేరేడు గింజలు రోజు సక్రమంగా తీసుకోవడం వలన ఇన్సులిన్ ఉత్పత్తి సక్రమనగా జరుగుతుంది.

నేరేడు గింజల చూర్ణాన్ని ఒక మూడు గ్రాముల పాటు మూడు పూటలు తీసుకోవడం వలన ఇన్సులిన్ చక్కగా విడుదల అవడం మరియు విడుదల అయిన ఇన్సులిన్ చక్కగా ఉపయోగకరంగా ఉండటానికి సహకరిస్తుంది. మధుమేహ వ్యాది ఉన్నవారికి ఎక్కువగా దాహం వేస్తూ ఉంటుంది. దహార్తిని తగ్గించడానికి రోజు నేరేడు పండు తీసుకోవడం లేదా నేరేడు గింజల చూర్ణం తీసుకోవడం ఉత్తమం.

### పైల్స్ ని తగ్గించడానికి నెరుడుపండు

నేరేడు పండు తినడం వలన పైల్స్ తగ్గిపోవడానికి సహకరిస్తాయి నేరేడు పండుకు మాలినాలను దూరం చెసి జీర్ణ సంబందిత సమస్యలను దూరం చేసే గుణం వలన శరీరంలోని మాలినాలను దూరం చేసి ఎటువంటి వ్యర్థ పదార్థాలు లేకుండా పేగులను శుభ్రపరుస్తాయి మల బద్దకం సమస్యను దూరం చేస్తాయి.